# సంపంగి

— కె. కృష్ణకుమారి

"ఏమే, ఇలారా" భార్యను కేకేశాడు కృష్ణారావు.

"ఆ - వస్తున్నా," చేతులు కొంగుకు తుడుచుకుంటూ వచ్చింది సావిత్రమ్మ.

"అల్లుడు ఉత్తరం ఇచ్చాడు. పెద్దమ్మాయి నిర్మల ఆరోగ్యం బాగుండలేదు తరుణిని పంపించమంటూ."

ఒక నిముషం తరుణివంక చూసి "అమ్మాయినేం పంపించుతామండీ. చెట్టంత ఎదిగిన పిల్లని ఇంట్లో కూర్చోపెట్టుకున్నది చాలక. కాకపోతే నాలుగురోజులు నేనైనా వెళ్ళిరావాలి. ఆయ నసలే పట్టుదల మనిషి."

"పంపకపోతే ఆయన కోపం. పంపించ లేక మన బాధ" పట్టి దురదృష్ట వంతురాలు. దానదృష్టం మంచిదయితే మనపరిస్థితు లిలామారేవి కావు. పెద్దపిల్లలిద్దరి వలెనే అదీ ఒక ఇంటి దయ్యేది మనకీ చింతా తప్పేది. కలో గంజో వుంటే తాగేవాళ్ళం. లేకపోతే పండుకునే వాళ్ళం" నిట్టూర్చాడు క్రిష్ణమూర్తి

అలా ఎందుకు జరుగుతుందండీ. మన ముఖాన చూసి సంతోషించే రాతుండొద్దూ."

"వూరుకో సావిత్రీ, దీనికంతకీ కారణం నేనే. దానికి చదువు చెప్పించకుండా చిన్నప్పుడే పెళ్ళి చెయ్యాల్సింది. ఇప్పుడు నావల్లేమౌతుంది! పక్షవాతంతో కాళ్ళు, చేతులు పడిపోయి మంచానపడ్డాను. అమ్మాయి ఉద్యోగం చేసి ఆ మూడువందలు తేబట్టి సరిపోతావుంది. లేకపోతే మన బ్రతుకులు ఏమయ్యేవో! చెంపల ప్రక్కల నుండి నీళ్ళు జర జర కారిపోతుండగా మాట్లాడుతూనే ఉన్నాడు.

అంతవరకు కుర్చీలోకూర్చుని మౌనంగా వింటున్న తరుణి లేచి నిలబడి "వూరుకోండి నాన్నా. మీరిందులో బాధపడవలసిందేమీలేదు. మీకు ఓపికున్నంత కాలం కష్టపడ్డారు మీ కర్తవ్యం నెరవేర్చారు నా వివాహం చెయ్యలేక పోయ్యాననే కదా మీ బాధ. నాకు రాసిపెట్టిలేనప్పుడు మీరేంచెయ్యగలరు నాన్నా! కొంతవరకు నేను అదృష్ట వంతురాలిననే చెప్పాలి. మీ దయవలన డిగ్రీ వుంది. మిమ్మల్నీ పోషించగల ఉద్యోగం వుంది. సరే. ఇవన్నీ ఎందుకుగాని. నాకు ఆఫీసుకు టైమౌతూ వుంది మరి. అమ్మను పంపించుదామా?"

"అమ్మా? తరుణీ! అమ్మనే పంపించేవాళ్ళం. కాని. తల్లీ, జబ్బుతో లేవలేని వాడ్ని. నా పనులు మీ అమ్మతో గాక నీతో చేయించుకోలేనమ్మా. నన్ను అర్థం చేసికో తల్లీ!"

"ఏం మాటలండీ అవీ, జబ్బుపడ్డాక బొత్తిగా ధైర్యం పోయింది మీకు. మీ ఇష్ట ప్రకారమే నేను వెళ్ళను. వీలయితే అమ్మాయి వెళ్తుంది." అంది సావిత్రమ్మ.

• •

తాసిల్దారుగారి పిల్లల హోదాలో గడిచిపోయిన బాల్యం, పట్టుచీరలలో పార్వతీదేవి వలె వుండే అమ్మ ఘనంగా జరిగిన అక్కయ్యల పెండ్లిండ్లు కండ్ల ముందు కనిపించగా గతమంతా వర్తమానమేనన్న అనుభూతిని పొందింది తరుణి బావ ఇంటికి బయలుదేరిందామె.

"ఏం బావా, అక్కయ్య కెలా వుంది, అసలేం జబ్బు" ఇంట్లో అడుగు పెట్టిన తరుణి సూట్ కేస్ చేత్తో పట్టుకునే అడిగింది.

డ్రాయింగ్ రూంలో కూర్చుని ఫైళ్ళు చూసుకుంటున్న బావ హరనాధ్ తలెత్తి చూసి "ఓ, నువ్వా. రా, రా. నీ కోసమే

## 19-7-74

సంచిక నుండి ప్రారంభం




త్వరలో

చలనచిత్రంగా రూపొందించనున్న

నవల

చూస్తున్నాను" అంటూ ప్రక్కనున్న కుర్చీ చూపించాడు.

"కూర్చుంటాను గాని. అక్కయ్యేది, ఎలా వుందో చెప్పండి ముందు"

"మీ అక్కయ్యను అమెరికన్ హాస్పిటల్లో జాయిన్ చేశాను. పదిరోజుల నుండి జ్వరం. ఇంట్లో పిల్లల్ని. అక్కడ ఆమెను చూసుకోవటం నా వల్లకావటంలేదు. అందుకే నిన్ను పిలిపించాల్సి వచ్చింది."

"దానికేముందిలే బావ, పిల్లలందరు స్కూలుకెళ్ళినట్లున్నారే, నువ్వెళ్ళి స్నానం అదీ చెయ్యదల్చుకుంటే లోపల వంటమనిషి నరసమ్మ వుంది; కాఫీ ఫ్లాస్కులో వుంటుంది".

"బాగుంది బావా మీరు నాకు మర్యాద చెయ్యాలా, నాకు అక్కయ్యను చూడాలనివుంది ఎప్పుడు వెళదాం?"

హరనాధ్ వాచీ చూసి "లాభంలేదు, పదకొండుగంటలు దాటితే విజిటర్సను రానివ్వరు నువ్వు భోజనం చేసి కాసేపు రెస్టు

తీసుకో, సాయంత్రం వెళదాం"
తరుణి లోపలికి వెళ్ళిపోయింది.

* * *

సాయంత్రం నాలుగ్గంటలకు తరుణి, హరనాథ్ కారులో బయలుదేరారు. బాక్ సీట్లో కూర్చున్న తరుణి ఆలోచనలు నిర్మల అక్కయ్య చుట్టే తిరుగుచున్నవి డ్రైవింగ్ సీట్లో కూర్చున్న హరనాథ్ ఠీవిగా, చక్కగా వున్నాడు నిర్మలక్కయ్య చాలా అదృష్ట వంతురాలు చక్కనివాడు, సమర్థుడు అయిన భర్త సాంగత్యంలో జీవితం నిత్య నూతనంగా వుంటుంది. అక్కయ్య అతని జీవితంలో ప్రవేశించిన ఈ పదేళ్ళలోనే బాప రెండు లక్షలు పెట్టి అధునాతనమైన భవనం కట్టించాడు. అక్కయ్య, పిల్లలు వాడుకుంటూ నిశ్చింతగా వున్నారు. సుఖసౌఖ్యాలను పంచిన అనురాగ దాంపత్యం అనుకుంది తరుణి

ఇంతలోనే కారు హాస్పిటల్ చేరింది. కార్లో దిగారు. లోపలికి వెళ్ళారు.

"నిర్మ, నిర్మా" పిలిచాడు హరనాథ్.
"నిర్మల కళ్ళు మూసుకునే వుంది.
"నిర్మా, తరుణి వచ్చింది" ముఖం దగ్గరికి వంగి మెల్లగా చెప్పాడు.
మెల్లనే కళ్ళు తెరిచి చూసింది నిర్మల. కుడి చెయ్యి చాచి తరుణిని దగ్గరకు తీసికొని మంచం మీద ప్రక్కనే కూర్చోబెట్టుకుంది.
"అమ్మా, నాన్నా బాగున్నారా చెల్లీ" నీరసంగా అస్పష్టంగా వుంది నిర్మల గొంతు

"అంతా బాగున్నారక్కయ్యా, అమ్మా, నాన్న చాలా బాధపడుచున్నారు నీ ఆరోగ్యం బాగులేదని. నిన్ను వచ్చిచూడలేక పోయినందుకు అమ్మ మరీ ఇదై పోయింది,

నిర్మల రాలిపోయిన నిట్టూర్పులు వంటి ... నీరసంగా కళ్ళు మూసుకుంది,

ముఖమంతా పాలిపోయి ఎంతో కాల నుండి జబ్బుతో తీసికుంటున్నట్లుగా వుంది
"నేను తర్వాత వస్తాను నిర్మా" హర నాథ్ వెళ్ళిపోయాడు అతను వెళ్ళిపోయి తర్వాత తరుణికి ఫ్రీగా అన్పించింది.
ఇంటికి, హాస్పిటల్‌కి మధ్యన దొర్లిపో తున్నాయి రోజులు పొందాగా, అందంగా సరదాగానే గడుపుతున్నారు బావా మరదళ్ళు పిల్లలుకూడ తరుణికి బాగా చేరువయ్యారు.
ఒకరోజు పిల్లలందరు సినిమాకు బయలు దేరారు. తరుణికి కూడ వెళ్ళాలని వుంది కాని ఆ మాట పైకి అనలేకపోయింది. ఒక మాట మాట్లాడితే తక్కువ, రెండయితే ఎక్కువ అన్నట్లుండే హరనాథ్‌కు జంకి వూరుకుంది.
"ఈ రోజు వంటకు ప్రత్యేకత వుంది చాలా బాగుంది!" భోజనం ముగించబోతు అన్నాడతడు విని వూరుకుంది.

ఫిలింఫేర్ చేతపట్టుకుని గదిలో కెళ్ళబోయిన తరుణిని ఆపి, "పద మేడ మీద రూఫ్‌గార్డెన్ చూద్దువుగాని" అన్నారు
పైకి అడుగు పెట్టిన తరుణి అలా నిలబడి పోయింది. "అబ్బ, ఎంత చక్కని గార్డెనో, ఎంత గొప్ప హోటళ్లో మాత్రమే ఇంత మనోజ్ఞమైన తోట వుంటుందా అందము, పరిమళము మిళితమై అవతరించిన నందన వనము" అనుకుంది.
"తరుణీ, ఇలారా!" హరనాథ్ కేక విన్పించిన వైపుగా చూచింది. టేబిలు మీద ఠీవిగా ఒక ప్రక్కకు వాలి తన వంక చూస్తున్న అతని చేతిలో వేణువు కన్పించింది. ఇంతవరకు తనను మైమరపించినది హరనాధ్ చేతిలోని వేణువన్న సంగతి గ్రహించిన తరుణి తడబడింది. మెల్లగా వెళ్ళి అవతలగావున్న కుర్చీలో కూర్చుంది.
టేబిల్ మీదనున్న ఆ చక్కని గ్లాసు లెందుకో. ఆ సీసాలోని పదార్థ మేమిటో, కను కొనల నుండి చూచిన వెంట వే

తరుణి మనస్సులోని ఆహ్లాదమంతా గప్పున ఇగిరి పోయింది. శరీరమంతా ఉడికిపోతున్నట్లుగా వుంది. అలవిగాని పరిస్థితులలో చిక్కుపడిపోయినట్లు మనసు విలవిల లాడింది.

షెల్ఫ్ క్రింద నుంచి సోడాలు తీసి గ్లాసుల్లో పోసి ద్రవంతో కలిపాడు హరనాథ్.

ఒక గ్లాసు తరుణి ముందుకి జరిపి "తీసుకో" అన్నాడు. తరుణి మనస్సులోని ఆలోచనా వేగం హెచ్చింది. "ఏం చెయ్యాలి, నన్ను తీసికోమనటంలో అతని ఉద్దేశ్యమేమిటి? పరుషకు మరగలిగినట్టే కావచ్చును గాని వ్యక్తిత్వంలేని దానను మాత్రం కానని గుర్తించలేనివాడా ఇతను? నానా గడ్డి కరవటానికి నేను జంతువును కాదు."

అన్నానుకుంది తరుణి. గొంతులోని మాటలు బయటికి రాలేదు. క్రీగంట కోపంగా చూసింది.

డ్రింకు తీసుకుంటూ అతనూ తరుణి వంకే చూస్తున్నాడు.

"నా కిష్టంలేని పని ఎవ్వరు నా చేత చేయించలేరు చనువుకున్నా బావున్నా. పరిస్థితుల నెదుర్కొనలేనా? ఎదుర్కొన గలను గలను.... గలను" మనస్సులోనే గట్టిగా నిర్ణయించుకుంది గుర్తుగా పిడికిళ్ళు బిగిసినై.

"బాగుంది వోజా, తీసుకో గ్లాసు, మత్తు కాదులే. గమ్మత్తే. నీ చేతిపంట పుణ్యమా అని హాయిగా తిన్నాను. కోకాకోలాలో సోడా కలిపాను, అంతే" నవ్వుతూ అన్నాడు హరనాథ్

అయినా ఆమె గ్లాసందుకోలేదు.

"నిజమే చెప్తున్నాను. నన్ను నమ్ము ఎవరూ మోసపోలేదింతవరకు. సిప్ చేసి చూడు, నీకే తెలుస్తుంది."

అప్రయత్నంగానే గ్లాసందుకుంది. "నిజమే, కోకాకోలాయే." నవ్వొచ్చింది. తన వూహాలే తనను బెదరగొట్టాయి. ఎంత భయంకరంగా వూహించింది! నవ్వాపుకోలేక పోయింది పొలిమారటంతో ఉక్కిరిబిక్కిరైంది.

ఆమె కంగారుకు అతనూ నవ్వాడు.

మనసు తేలిక పడింది. రూఫ్‌గార్డెన్ మరల కన్నుల పండువుగా కన్పించుతావుంది తరుణికి.

"తరుణీ"

"ఏం బావా?"

"నీకో కథ చెప్పనా?"

"చెప్పండి"

హరనాథ్ ముఖంలోకి చూసింది. ఏ భావము కన్పించలేదు. కాలక్షేపమునకు చెప్తున్నట్లుగా వుంది అతని ధోరణి. అయినా శ్రద్ధగా వింటోంది.

"నా స్నేహితు డొకడు ఇంజనీరుగా పనిచేస్తున్నాడు పేరుకి ఉద్యోగిగాని లక్షలకేం కొదవలేదు. అందచందాలు పుష్కలంగా వున్నవాడు. అతనికి విద్యావతి, ఆరోగ్యవంతురాలైన పిల్ల కావాలి. కట్నం అక్కరలేదు. నీ ఎరుకలో ఎవరైనా వున్నారా?"

"బాగుంది బావా! మన దేశంలో యువతులకు కరువా? ఒక్కరు గాదు. పలుగురు కన్యలనైనా భరించగల ధనవంతుడికి పిల్ల కరువా? చెప్పమను" చిరునవ్వుతో అంది తరుణి.

"కరెక్ట్, నేనూ అదే అన్నాను అతనితో. అతని భార్య కూడ ఒప్పుకుంది. అనారోగ్యముతో బాధ పడుతున్న నేను మిమ్మల్ని బాగా సుఖపెట్టలేను. నేను ఆమెను స్వంత చెల్లెలిగా చూసుకుంటాను. ఆమె రావటం వలన మనకూ, పిల్లలకు, తరిగిపోయేదేమి లేదు ఆమె సుఖపడుతుంది. మనల్ని సుఖపెడుతుంది. తప్పకుండా మీరు నాకొరకు చెల్లెల్ని తీసుకురావాలి" అందంట - ఆగాడు హరనాథ్

"ఓ, అదా కథ! ఆమె ఎంతపనికి చదువు

సుంది! పిలలెందరు?"

"ఎంతలే హైస్కూలు చదువే! ముగ్గురు పిల్లలు." నసిగాడు హరనాధ్.

"అతని విషయంలో మీ అభిప్రాయ మేమిటి?" తరుణి ప్రశ్నించింది.

"ఆడ పిలలకు ఒక వయసు దాటిన తర్వాత ఈరోజుల్లో పెండ్లి కావటం కష్టం. విద్యాధికులైన వయసు మీరిన స్త్రీలెందరో ఉద్యోగాలు చేసుకుంటూ రోజులు నిస్సారంగా వెళ్ళబుచ్చుతున్నారు నువ్వన్నట్లు ధనవంతుడైన పురుషుడికి మరొక స్త్రీ భారం కాకపోగా మరింత సుఖాన్నిస్తుంది. వరకట్న సమస్యకు ఇది కొంత వరకు పరిష్కారంకూడా నంటాను" ఉత్సాహంగా వివరించాడు

"నిద్రొస్తుంది. ఇంక నేను క్రిందికి వెళతాను" లెచి నిలబడింది. "గుడ్‌నైట్ తరుణి, నా స్నేహితుడి విషయం మరిచి పోకు" మరొకసారి గుర్తు చేశాడు.

"ఎప్పుడూ మర్చిపోను. గుడ్‌నైట్."

* * *

నిర్మలను హాస్పిటల్ నుండి డిస్చార్జి చేశారు పథ్యం పుచ్చుకోవటం మొదలు పెట్టింది తరుణి వచ్చి అప్పటికే చాలా రోజులైంది ఇంక వెళ్ళటానికే నిశ్చయించుకుంది

"అక్కయ్యా. రేపు ఉదయం బండికి నేను వెళ్దామను కుంటున్నాను" నిర్మల బేలగా తరుణి చేతులు పుచ్చుకుని కన్నీరు కార్చింది.

బాధపడకు, నేను వచ్చి నెల రోజులు దాటిపొయ్యింది ఆఫీసుకి వెళ్ళాలి. అమ్మా నాన్నగార్లు చేతికింద మనిషిలేక ఇబ్బంది పడతారు నన్ను వెళ్ళనివ్వు."

"చెల్లీ నువ్విక్కడుంటే నాకెంత మనశ్శాంతిగా వుందో నీకెలా చెప్పనే!"

ఆశ్చర్యంగా చూసింది తరుణి.

"ఇందులో మనశ్శాంతి దేముంది. నీరసంగా వుండటం వలన నీకలా అనిపింపుతూ వుంది గాని, ఒక్క పదిరోజుల్లో బావ నిన్ను మామూలు మనిషిని చేసి సినిమాలకు, షికార్లకు తిప్పరూ! అప్పుడసలు నేను గుర్తుంటానా అక్కయ్యా!" నవ్వించాలని చూసింది తరుణి.

"సుఖం - సంతోషం!" పొంగి వచ్చే దుఃఖాన్నాపుకోలేక దిండులో తలదూర్చుకుంది నిర్మల.

"అక్కయ్యా, నిన్ను ఓదార్చగలిగిన వయస్సులేదు నాకు. ఊరుకో, నువ్వెందుకో బాధ పడుతున్నావు. అష్టయిశ్వర్యములను కలిగి వున్న నువ్వు సుఖపడకపోతే, సుఖమనే పదంలోనే సుఖం లేనట్లు. నా వంక చూడు. నన్ను పరాయిగా భావించకు నీ బాధేమిటో చెప్పు." రెండుభుజాలుపట్టుకుని నిర్మలనులేపి కూర్చొబెట్టింది. గుడ్డ తడిపి, తెచ్చి ముఖం తుడిచి, పౌడరు రాసి బొట్టు పెట్టింది. తర్వాత హార్లిక్సు కలిపి తాగించింది. కృతజ్ఞతను కళ్ళతోనే తెలియ పరిచింది నిర్మల.

"ఇంక చెప్పక్కయ్యా" కుర్చీ దగ్గరకు లాక్కుంది

"చెప్పటానికేముందిగాని, నేనొక మాటడుగుతాను ఆవేశ పడననీ, నన్నసహ్యించుకోనని నువ్వు మాటివ్వాలి." చెయ్యి జాచింది నిర్మల.

"సరే, నువ్వేమి చెప్పినా నేను ఆవేశ పడను, నిన్నర్థం చేసుకుంటానికే ప్రయత్నించుతాను" చేతిలో చెయ్యేసింది తరుణి.

"చాలా కాలం నుండి నా ఆరోగ్యమేమీ బాగుండటం లేదే. నా వలన మీ బావకు సుఖం లేదు, ఆయన చాలా సర్దాయైన మనిషి. పై అంతస్థులో వ్యక్తి కావటం వలన పార్టీలకు, క్లబ్బులకు పక్కన నేను లేకపోవటం చాలా ఇబ్బందిగా వుంది

(మిగతా 62 వ పేజీలో)

# పంపంగి

(8 వ పేజీ తరువాయి)

ఆయనతో నేను వెళ్ళగల ఓపిక గాని సర్దా గాని నాకు లేవు." ఒక నిముషం ఆగి వూపిరి పీల్చుకుంది.

"ఊ, సరే, తర్వాత"

"అందుకని ఆయన్ని నేనే బలవంతం చేసి ఒప్పించాను నీ వంటి పిల్లయితే ఆయనకు అన్ని విధాలా సరిపోతుంది అటువంటి వ్యక్తివి నువ్వే కావాలని నా కోరిక. నువ్వు కాని పక్షంలో నా జీవితం మరీ అధ్వాన్నమై పోయే అవకాశముంది. నువ్వు సరేననాలి. అప్పుడే నాకు నిశ్చింత." పారం చదివినట్లు చెప్పి కళ్ళు మూసికుని అటువైపు తిరిగి పండుకుంది.

తరుణి మెల్లగా నిర్మల భుజం మీద తల వాల్చి "అక్కయ్యా, ఎవర్ని ఎవరు బలవంతం చేసి ఒప్పించారో నా కర్థమైంది. నువ్వు సర్దాలకు, షికార్లకు పనికి రాని దానివని చెప్పినా నేనన్నమ్మను. నా కంటె సర్దాగా గడపగలవు నీ సమక్షంలో నీ ప్రేండ్సు ఒకప్పుడు నీ భర్త కూడ రోజొక క్షణంగా గడిపారన్న సంగతి నాకు తెలియందికాదు. నీ ఆరోగ్యం కూడ నువ్వన్నంతగా పాడై పోలేదు ఏదో జరిగింది. అందుకే నువ్విలా ఐపోయావు అదేమిటో చెప్పాలి నువ్వు నిగ్గదీసింది తరుణి

"ఏం జరగలేదు నేను చెప్పింది నిజమే. పిల్లల కొరకైనా నేను బ్రతకాలని నీ వంటే, నేను చెప్పినదానికి ఒప్పుకో." కళ్లు తెరవ

---

కాస్సేపయిన తర్వాత "ఊ, అబ్బా!" అంటూ మూలిగాడు భాను

బరువుగా కళ్ళు తెరిచాడు భాను.

ఎదురుగా సుభద్ర. అతని కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"ఎలా వుంది బావా?"

"ఫర్వాలేదు" అన్నాడు భాను కొంచెం పక్కకి ఒత్తిగిలి.

"మనవాళ్ళంతా ఏరి? నేను పడిపోయి ఎంతసేపయింది" అన్నాడు భాను కొంచెమాగి

జరిగిందంతా చెప్పింది సుభద్ర.

లేవడానికి ప్రయత్నించాడు కాని ఒంట్లో బొత్తిగా ఓపిక లేనట్లనిపించింది.

"లేవకు బావా, కాస్సేపు పడుకో" అంది సుభద్ర భానుని లేవనీయకుండా చేయి అడ్డుపెట్టి.

ఇంతలో పార్వతమ్మ పాలు వేడిచేసి తెచ్చి ఇచ్చింది. భాను మోచేతిమీద బలం మోపి దిండుకి జారగిలబడి కూర్చున్నాడు.

సుభద్ర పాలగ్లాసు అతని నోటికి అందించింది.

పాలు తాగటం అయ్యాక భాను చిన్నగా నవ్వాడు

"ఎందుకో ఆ నవ్వు?" సుభద్ర అడిగింది.

"హాయిగా వుంది ప్రాణానికి, అందుకని నవ్వాను అన్నాడు భాను మళ్లీ నవ్వి.

"ఏమిటి హాయి? గాయం అవటమా?" వెక్కిరింతగా అడిగింది సుభద్ర.

"కాదు ఇన్నాళ్లకి నీతో సేవచేయించుకునే భాగ్యం కలగటం" అన్నాడు భాను చిలిపిగా.

సుభద్ర మాట్లాడలేదు తల వంచుకుని కూర్చుంది

"ఇంతకీ ఏమంటావు?" అడిగాడు భాను.

"దేని సంగతి?" తెలియనట్టు అడిగింది సుభద్ర.

"అదే – మన పెళ్ళి సంగతి"

సుభద్ర "ఫో." అంటూ లేచి వెళ్ళబోయింది

ఆమె చేయి పట్టుకుని "సమాధానం చెప్పవేం?" అన్నాడు భాను

[సశేషం]

కుంటాను అంది నిర్మల.

"సరే అయితే. నా మీద నీకే మాత్రం ప్రేమున్నా నిజం చెప్తావు. నువ్వు చెప్పక పోతే నేను చచ్చినంత ఒట్టే"

ఒకటి రెండు మూడు ...నాలుగు. ఐదు నిముషాలు

నిర్మల నోరెత్తి మాట్లాడలేదు

తరుణి లేచి వెళ్ళి సూట్‌కేస్‌తో తిరిగొచ్చింది. "అక్కయ్యా వెళ్ళొస్తాను."

"తరుణీ ఇలారా" కేకేసింది నిర్మల. గడప దాటబోయిన తరుణి వెనక్కి వచ్చింది

"వచ్చాను. జరిగింది జరిగినట్లు చెప్పు."

నిర్మల మొదలు పెట్టింది.

"ఆ రోజు మీ బావ క్యాంపు వెళ్ళారు. పాప పుట్టలేదప్పటికి. బాబు లిద్దరు స్కూలు కెళ్ళారు నాకేమీ తోచక మ్యాట్నీ సినిమా కెళ్ళాను అప్పటికే సినిమా మొదలైంది సినిమా చాలా బాగుండటం వలన ఉత్సాహంగా చూస్తున్నాను రాజబాబు హాస్యానికి జనం పగలబడి నవ్వుతున్నారు నేను నవ్వాపుకుంటూ అప్రయత్నంగా ముందు వరసవైపు చూశాను. సందట్లో సమారాధన సన్నట్లు ఒకాయన ప్రక్కనావిడని ముద్దెట్టుకుంటున్నాడు ఆవిడేమోగాని నేను సిగ్గుపడిపోయాను ముందు ఇంటర్‌వెల్‌లో కావాలని వాళ్ళిద్దరి వంకా చూశాను అతనెవరో కాదు. మీ బావగారే అప్పుడే ఆయనా నా వంక చూశారు చాలా మామూలుగా నవ్వి, అటు తిరిగి ఆమెతో సంభాషణలో లీనమైపోయారు హత్య జరుగుతుండగా చూసినట్లు షాక్ తిన్నాను. నిజంగా అది హత్య కాదు ఆత్మహత్య. ఆ క్షణంలోనే నాలోని సర్దాలకు, సుఖాలకు సమాధి కట్టడం జరిగింది.

ఆయన కది యింకొక విధంగా ఉపయోగపడింది తెర తొలిగింది నిర్భయంగా తడవకొకర్నిగా ఇంటికి తీసుకురావటం మొదలు పెట్టారు బుద్ధి వున్న మనిషికి మానాభిమానాలు సిగ్గు బిడియం వుండటం సహజం. అన్నీ విడిచిన మనిషి గనుక క్రమబద్ధమైన జీవితాన్ని వదిలి శారీరకమైన సుఖానికి అర్రులు చాస్తున్నాడు నా వాడని చెప్పుకోలేను ఆ శరీరపు స్పర్శనుకూడ భరించలేను. అందుకే అనారోగ్యమనే సాకును ఆశ్రయించాను ఆయన కోరినప్పుడు నిరాకరించాను జబ్బువంకతో దాంపత్య సుఖం లేక పోయే సరికి మా మధ్యగల సాన్నిహిత్యంకూడ తగ్గింది అనురాగమనే పదం నామ మాత్రంగా మిగిలి పోయింది. అవసరాలకు మాట్లాడు కుంటాం డబ్బుకు కొదువలేదు రోజులు నిరర్థకంగా వెళ్ళి పోతున్నవి

ఇంతలో నాకు టైఫాయిడ్ వచ్చింది. ఈ కొద్ది కాలంలో. నీ ఆకర్షణలో పడ్డారు. ఇంకొకటి కూడ ఆలోచించారు మనిద్దరం అయితే గొడవ ఉండవు గుడిలో మెల్లన్నట్టు పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం. నువ్వయితే పిల్లల భవిష్యత్తుకు అడ్డుండదు. పరువు, ప్రతిష్ఠలకు లోటుండదు కనుక నా చేత నిన్నడిగించారు

కాని నిన్ను నేను మనఃపూర్వకంగానే ఆహ్వానించుచున్నాను ఈ ఇంటికి నన్ను నమ్ము" ముగించింది.

"అలాగే నువ్వు పండుకో, చాలా పొద్దు పోయింది నీకు రెస్టు బాగా అవసరం నేను బావకు చెప్తాలే నా నిర్ణయం." లేచి నిలబడి దుప్పటి కప్పి, బెడ్ లైటు వేసి తన గదిలోకి వెళ్ళి పోయింది.

* * *

"ఈ కబురు మీకిమ్మంది తరుణి", హరనాథ్ కందించింది నిర్మల.

"అరే, తరుణి వెళ్ళిపోయిందా, ఎప్పుడు?" ఆశ్చర్యపడ్డాడు

తెల్లవారుజామున నాలుగ్గంటకి

వెళ్ళింది. మీరు మంచి నిద్రలో వుంటారని డిస్టర్బ్ చెయ్యవద్దంది"

కవరందుకుని తన గదిలోకి వెళ్ళిపోయాడు గదిలో ప్రవేశించిన మరుక్షణమే కవరు చించి చదవసాగాడు

"బావా!

నేను ఒప్పుకుంటున్నాను నేను విద్యాధికురాల్ని దానితోపాటు వయసు మీరినదానను, వరకట్న సమస్య కారణంగా రోజులు విస్తారంగా వెళ్ళబుచ్చుచున్న అవివాహితనని మీరన్న మాటకు ఆశ్చర్యపడకండి. మీరు నన్ను డైరక్టుగా అనలేదు లెండి. అయితే మీరు, నన్ను ఏ హోదాలో స్వీకరించదల్చుకున్నారు? చట్ట రీత్యాగాని శాస్త్ర రీత్యాగాని మీకు నేను భార్యను కాలేను ఆ ఇంటికి కోడల్నికాదు మీ బిడ్డలకు తల్లి వుంది. ఏ విధంగా చూచినా మనిద్దరి మధ్య ఉండబోయే భోగం ధర్మబద్ధమైనది కాదు.

ఎంత కలియుగంలో పుట్టినా అవినీతితో కాపురం చెయ్యలేను అని నీతిని నీతిగా చిత్రించగల, స్వార్థం నాలోలేదు.

"నల్గురు కన్యలను భరింపగల ధనవంతుడికి పిల్ల కరువైందా" అని నేనడిగిన ప్రశ్నకు నువ్వు వేరే అర్థం చెప్పుకున్నావు. నా ఉద్దేశ్యం అదికాదు, నల్గురిని చేరదియ్యమనికాదు నల్గురికి కన్యాదానం చెయ్యమని అర్థం కట్నం లేకుండా, మీ బిడ్డలకు, స్నేహితులకు, సోదరులకు చేసికుంటే వరకట్న సమస్య రూపుమాసిపోదంటారా?

మీరు అక్కయ్యను దూరం చేసికొంటున్నారు, గాని, ఏ నిముషంలో మీరు పశ్చాత్తాపపడినా, మరుక్షణమే సంస్కార హృదయంతో, మంచి ఆరోగ్యముతో మిమ్మల్ని స్వీకరించుటకు కొత్త పెళ్ళికూతురై ఎదురు వస్తుంది. అహంకారము, ఆరోగ్యము ఎల్లకాలము ఒకే విధంగా ఉండవు బావా; ఒక వేళ మా నాన్నగారివలె (క్షమించాలి) మీరూ .. ఆ రోజున మీకు అక్కయ్యే శరణ్యం, మీ బిడ్డలే మీకు అండ.

సంపంగి సొగసులరాణి కాకపోవచ్చును. కాని, దాని ప్రత్యేకత నెవ్వరు కాదనలేరు. సాటిలేని పరిమళం దాని సొత్తు.

వరకట్న సహితంగా నేను పెండ్లికూతుర్ని కాలేకపోవచ్చును. కాని శరీర సౌఖ్యము నాశించి నీ యింటిలో ఉంపుడుగత్తెగా జేరేకంటే, ఒక నిరుద్యోగినో, చిరుద్యోగినో చేసికొని, అతనికి తోడుగా నిలిచి, అతని నీడలో హాయిగా సేదదీర్చుకుంటాను.

నన్ను మీ సోదరిగా భావించి నా మాటలకు విలువ నిస్తారన్న నమ్మకతో

— తరుణి.



Edited, Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd. by M. Nagabhushanam, at Swatantra Art Printers, Vijayawada-6.